మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 16.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+16/12 Pages: 14+16/12 | సంపుటి (Volume): 13 సంచిక (Issue): 112 ‖ వెల (Price) రూ.6.50 | PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



- మోదీ ఓ నకిలీ బీసీ:జేడీయూ నేత నీరజ్
- మిలిటెంట్ల సమ్మెతో స్తంభించిన మణిపూర్
- మాజీ సీఈసీ ఎంఎస్ గిల్ కన్నుమూత
- అమెరికాలో భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ
- బెంగాల్ బీజేపీ నేతలకు 'ఉపాధి హామీ' సెగ

-లోపలి పేజీల్లో..


హుస్నాబాద్‌లో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జన సందోహానికి అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్





# ప్రజలు గెలవాలి.. ప్రగతి సాగాలి

## అభివృద్ధిని చూసి నన్ను దీవించండి

## హుస్నాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



ఆదివారం హుస్నాబాద్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు బీఫాం అందజేస్తున్న పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్

### అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

- స్పష్టమైన అవగాహనతో ఓటేస్తేనే ప్రజలు గెలుస్తారు
- ప్రజలందరి సహకారంతోనే నంబర్‌వన్‌గా తెలంగాణ
- కాంగ్రెస్‌కు 10 చాన్స్‌లు ఇస్తే ప్రజలకు చేసిందేంది?
- 60 ఏండ్ల కిందే దళితబంధు ఉంటే పేదరికం ఉండేదా?
- విధివంచితులను ఆదుకోవాల్సిన బాధ్యత సమాజానిదే
- నేడు రైతులకు కంటినిండా నిద్ర.. కడుపునిండా కరెంటు
- వడ్ల రాశులు చూస్తే లక్ష్మీదేవి నాట్యం చేస్తున్నట్టున్నది
- మిషన్ భగీరథలాంటి పథకం ప్రపంచంలోనే లేదు
- సీఎం హోదాలో మళ్లీ హుస్నాబాద్‌కు వస్తా: కేసీఆర్ › 2
- అభ్యర్థి వొడితెల సతీశ్‌కు బీఆర్ఎస్ బీ-ఫాం అందజేత

"తొమ్మిదిన్నరేండ్ల కిందట తెలంగాణ పరిస్థితి ఎంత భయానకమో గుర్తు చేసుకోవాలి. పోరాడి తెలంగాణ తెచ్చుకున్నట్టే.. ప్రజలందరి సహకారంతో తెలంగాణను ఈ రోజు అనేక రంగాల్లో నంబర్ వన్ స్థానానికి తీసుకుపోయినం. కేంద్రం సహకరించకున్నా, గౌరవెల్లిలాంటి ప్రాజెక్టులను అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు ఎన్ని కేసులు వేసినా, ఎన్ని కుట్రలు చేసినా అన్నింటినీ అధిగమించుకొంటూ ఒక్కొక్కటీ పూర్తిచేసుకొంటూ వచ్చాం. అద్భుతమైన విజయాలు సాధించాం. ఆ క్రమం కొనసాగాలి.

-సీఎం కేసీఆర్

### 69 మందికి బీఆర్ఎస్ బీఫాం

- స్వయంగా అందజేసిన కేసీఆర్
- సదా సంస్కారంతో నడుచుకోండి
- ప్రతి కార్యకర్తతోనూ మాట్లాడండి
- అభ్యర్థులకు సీఎం దిశానిర్దేశం › 4

### ప్రజాహితం.. ప్రగతి రథం

- తెలంగాణ పదేండ్ల పాలసీలే అందుకు నిదర్శనం
- గత మ్యానిఫెస్టో 99.99 శాతం అమలు చేశాం
- మరిన్ని ప్రోత్సాహకాలతో పాలసీల కొనసాగింపు
- మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా సీఎం కేసీఆర్ › 5



ఆదివారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత, పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య దంపతులు

## కేసీఆర్‌తో పొన్నాల భేటీ


### సాదరంగా స్వాగతించిన ముఖ్యమంత్రి

### నేడు జనగామ సభలో బీఆర్ఎస్‌లో చేరిక

హైదరాబాద్, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌తో పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆదివారం ప్రగతిభవన్‌లో భేటీ అయ్యారు. పొన్నాల లక్ష్మయ్య, అరుంధతి దంపతులను సీఎం కేసీఆర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, దేశ రాజకీయాలపై ముచ్చటించారు. పొన్నాల యోగక్షేమాలను సీఎం కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవ రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ నేత దోసోజు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. పొన్నాల సోమవారం బీఆర్ఎస్‌లో చేరనున్నారు. జనగామలో బీఆర్ఎస్ నిర్వహించే బహిరంగసభలో అధినేత, సీఎం కేసీఆర్.. పొన్నాల లక్ష్మయ్యకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే బహిరంగసభకు హైదరాబాద్ నుంచి సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో పొన్నాలను తనవెంట తీసుకెళ్లనున్నారు.

### వన్ నేషన్.. వన్ ఐడీ!


- విద్యార్థుల గుర్తింపునకు కేంద్ర ప్రభుత్వం యోచన
- ఆధార్ తరహాలో 'అపార్'
- అన్ని బడులకూ వర్తింపు
- విద్యార్థి అకడమిక్ చరిత్ర ఇందులో నిక్షిప్తం › 10
- ఐడీకి తల్లిదండ్రుల సమ్మతి తీసుకోవాలని ఆదేశాలు



## మరో 45 కోట్లు!

### కర్ణాటకలో కాంగ్రెస్ నేతకు చెందిన నగదు పట్టివేత



డీకే శివకుమార్‌తో కాంతరాజు(ఫైల్ ఫొటో)

- వెలుగులోకి వస్తున్న స్కాంగ్రెస్ లీలలు
- బిల్డర్ సంతోష్ ఇంట్లో ఐటీ సోదాలు
- ట్రంకుపెట్టెలు, బ్యాగుల్లో భారీగా నగదు
- ఆ నగదు కాంగ్రెస్ నేత కాంతరాజుదే
- ఐటీ అధికారులకు సంతోష్ వెల్లడి!
- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు వెదజల్లేందుకు కర్ణాటకలో వసూళ్లు

బెంగళూరు, అక్టోబర్ 15: ఎన్నికల వేళ స్కాంగ్రెస్ అక్రమాల పుట్టలు బద్ధలవుతున్నాయి. ప్రజా మద్దతుతో ఎన్నికల్లో గెలువడం కష్టమని తేలిపోవడంతో డబ్బు బలంతో ఓట్లు దండుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తున్నది. తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల నుంచి త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు పెద్ద ఎత్తున డబ్బును తరలిస్తున్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా కర్ణాటకలో ఆ పార్టీ నేతల ఇండ్లల్లో గుట్టలు గుట్టలుగా నగదు పట్టుబడుతుండటమే దీనికి నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. గురువారం కర్ణాటక కాంగ్రెస్ నేత, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు సన్నిహితుడైన ఆ రాష్ట్ర కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అంబికాపతి నివాసంలో రూ.42 కోట్ల అక్రమ సొమ్మును ఆదాయపన్ను శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. దీన్ని మరువకముందే › 10వ పేజీలో



### గుండు తాకింది గుండె కరిగింది

- ఎన్‌కౌంటర్‌లో తీవ్రంగా గాయపడిన మావోయిస్టుకు పోలీసుల ప్రాణదానం
- సహచరుడిని అక్కడే వదిలి వెళ్లిన నక్సల్స్
- అడవిదారిలో 5 కిలోమీటర్లు మోస్తూ దవాఖానకు తీసుకెళ్లిన పోలీసులు › 10
- జార్ఖండ్‌లోని సింగ్‌భూమ్‌లో ఘటన



టికెట్లు అమ్ముకున్నాడని ఆరోపిస్తూ ఆదివారం గాంధీభవన్ ఎదుట టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గద్వాల నియోజకవర్గ కార్యకర్తలు

## కాంగ్రెస్‌లో టికెట్ల కొట్లాట

### రేవంత్ టికెట్లు అమ్ముకున్నాడంటూ పోటెత్తిన నిరసనలు › 7

- గాంధీభవన్‌ను ముట్టడించిన మైనార్టీలు
- గేటుకు తాళం వేసిన గద్వాల కార్యకర్తలు
- కొల్లాపూర్ పార్టీ ఆఫీసులో రచ్చ రచ్చ
- పలుచోట్ల రేవంత్ దిష్టిబొమ్మల దహనం